అవినీతిపై అక్షర సమరం

# మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 356 | సోమవారం 1 డిసెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-






# త్వరలో నంది అవార్డులు !

- సినిమా షూటింగ్‌లకు దేశంలోనే ఏపీ అనుకూలం
- ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని ఆవిష్కరిస్తాం
- ముంబయిలో జరుగుతున్న సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్‌లో ఇన్వెస్టర్లతో మంత్రి కందుల దుర్గేష్

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

త్వరలో నంది అవార్డులు ఇస్తామని మంత్రి కందుల దుర్గేష్ ప్రకటించారు. సినిమా షూటింగ్‌లకు, పర్యాటకానికి ప్రధాన కేంద్రంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ లో తెలుగు చలనచిత్ర పరిశ్రమకు ఒక కొత్త అధ్యాయాన్ని రచిస్తున్నామని ఈ క్రమంలో ఏపీ సినిమాటోగ్రఫీకి కొత్త శకం ఆరంభమైందని ముంబయి జుహూలోని జేడబ్ల్యూ - మిగతా3లో

## విధ్వంసమైన రాష్ట్రాన్ని

# పునర్నిర్మిస్తున్నాం



- విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నాం
- సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చాం
- ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారు.
- గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదు
- "ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది
- మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి నల్లమాడు**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని పునఃనిర్మాణం చేసే పనిలో ఉన్నామన్నారు. సుపరిపాలనకు నాంది పలుకుతామని ముందే హామీ ఇచ్చామని, ఇచ్చిన హామీలు నమ్మి ప్రజలు 94 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిపించారని తెలిపారు. ఏలూరు జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు గోపీనాథపట్నంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. గుడ్ల నాగలక్ష్మి అనే మహిళకు పింఛను అందజేశారు. అనంతరం నల్లమాడులో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామసభలు అంటే మొక్కుబడిగా నిర్వహించడం కాదని, ఒక మార్పు రావాలని సీఎం చంద్రబాబు అన్నారు. అభివృద్ధి పనుల వివరాలన్నీ సచివాలయంలో అందుబాటులో ఉండాలని - మిగతా2లో



# ఇక్కడ డ్రామాలొద్దు

- బాధ నుంచి బయటకు రండి
- ప్రతిపక్షాలకు ప్రధాని కీలక సూచన
- వికసిత్ భారత్ లక్ష్యంగా తాము ముందుకెళ్తున్నాం
- తమ ప్రధాన లక్ష్యం దేశాభివృద్ధి మాత్రమే
- ప్రజాస్వామ్య దేశంలో అందరి అభిప్రాయాలు తెలుసుకోవాలి
- చట్టసభల్లో సమయానుకూలంగా చర్చలు తప్పనిసరి

# పండుగల సీజన్ వస్తోంది



- ప్రైవేటు ఆలయాలపై దృష్టి సారించాలి
- రద్దీపై ముందుగా తెలిపి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలి
- అధికారులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఆదేశం

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

రాష్ట్రంలోని ప్రైవేటు ఆలయాలు, అందులో భక్తు ల రద్దీ పట్ల అధికారులు ప్రత్యేక దష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆరీ ్టజీఎస్‌లో ఆ సంస్థ కార్యకలాపాలు, పీపుల్స్ పర్సెప్షన ్‌పై ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోబోయే రోజుల్లో వరుసగా పండగలు, ప్రత్యేక పర్వదినాలు వస్తున్నా యి, కాబట్టి అన్ని ఆలయాల్లోనూ భక్తుల రద్దీ ఎక్కువ గా ఉంటుందని చెప్పారు. జిల్లాలో అధికారులు తమ తమ పరిధిలో ఉన్న ప్రైవేటు ఆలయాల పర్యవే క్షణపైన కూడా దష్టి సారించాలన్నారు. ప్రైవేటు ఆలయాల నిర్వాహకుల నుంచి పండుగలు, పర్వది నాల సమయంలో ఆయా ఆలయాలకు ఎంత మంది భక్తులు రావచ్చు, రద్దీ నియంత్రణకు - మిగతా2లో

# బాధితులకు మంత్రి లోకేష్ భరోసా

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో అర్జీల స్వీకరణ



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి మంగళగిరి**

గుంటూరు జిల్లా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 76వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి సమస్యలు విన్నవించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన మంత్రి లోకేష్.. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులు స్వీకరించారు. దేవాదాయ శాఖ కింద రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో ఖాళీగా ఉన్న నాదస్వరం, డోలు, శతి, తాళం వాయిద్య కళాకారుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని అఖిల భారత నాయిబ్రాహ్మణ హక్కుల పరిరక్షణ సేవ, సంక్షేమ, జాతి ప్రక్షాళన సమితి ప్రతినిధులు - మిగతా3లో

# పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్

## నిరుపేదలకు బాసటగా ఎన్టీఆర్ భరోసా.. పార్టీలకు అతీతంగా పింఛన్లు, సంక్షేమం

## అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 01:**



ఎన్టీఆర్ భరోసా నిరుపేదల బతుకుల్లో ఆసరాగా, అండగా నిలుస్తున్నాయని, పేదల సంక్షేమం విషయంలో కూటమి ప్రభుత్వం రాజీలేకుండా పనిచేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. సోమవారం రామచంద్రపురం పురపాలక సంఘం పరిధిలోని 5, 6 వార్డుల్లో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ వారిని ఆప్యాయంగా పలకరిస్తూ.. వారి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 17 నెలల కాలంలోనే రూ. 50,763 కోట్లు ఎన్టీఆర్ భరోసా పింఛన్లుగా అందించామన్నారు. ఇది దేశంలోనే అతిపెద్ద నగదు బదిలీ కార్యక్రమంగా అభి వర్ణించారు. పార్టీలకు అతీతంగా పింఛన్లు, సంక్షేమం అందిస్తున్నామని, పూర్తిగా మంచానికే పరిమితమైన దివ్యాంగులకు రూ.15 వేలు పింఛను అందిస్తూ దేశంలోనే ఎక్కువ పెన్షన్ అందించే రాష్ట్రంగా నిలిచామన్నారు. సూపర్ సిక్స్ హామీలన్నీ సంపూర్ణంగా అమలు చేసామన్నారు. స్త్రీ శక్తి , తల్లికి వందనం పథకం అమలు చేశామన్నారు. అలాగే పేదల ఆకలి తీర్చడమే లక్ష్యంగా జగన్ రద్దు చేసిన 210 అన్నా క్యాంటీన్ లను పునరుద్ధరించి కేవలం 5 రూపాయలతో 2.5 లక్షల మంది పేదల కడుపు నింపుతున్నామన్నారు. జీఎస్టీ రేట్లు భారీగా తగ్గించి ప్రజలకు మేలు జరిగేలా చేసామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద సుమారు 46 లక్షల 85 వేల మంది రైతులకు లబ్ధి చేకూర్చామన్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేని వైసిపి కూటమి ప్రభుత్వంపై విషప్రచారం చేస్తుందని అన్నారు. ఆ విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని కూటమి పార్టీ శ్రేణులకు మంత్రి సుభాష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజు, డి ఈ శ్రీకాంత్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవిల్లి శివ, మాజీ మున్సిపల్ చైర్మన్ మేడిశెట్టి సూర్యనారాయణ, కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, పడాల బాబి, చప్పిడి సతీష్, పంపన శ్రీను, ఏసుదాస్, వాసంశెట్టి చంద్రశేఖర్, ఆయా పంచాయతీల సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఢిల్లీకి చేరుకున్న నారా లోకేష్

## మంత్రులు లోకేష్, అనిత లకు సహచర ఎంపీలతో స్వాగతం పలికిన ఎంపీ సానా సతీష్ బాబు కేశినేని శివనాథ్

**అంకుశం ప్రతినిధి అమరావతి డిసెంబర్ 1**





దేశ రాజధాని న్యూఢిల్లీకి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేరుకున్నారుఆంధ్రప్రదేశ్ లో మొంథా తుఫాను ప్రభావం వలన జరిగిన నష్టం అంచనా సమగ్ర నివేదికను కేంద్ర మంత్రులు అమిత్ షా, శివరాజ్ సింగ్ చౌహాన్ లకు అందించేందుకు సోమవారం ఢిల్లీకి విచ్చేసిన విద్య ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్, రాష్ట్ర హెూంశాఖ మంత్రి వంగలపూడి అనితలకు కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తో కలిసి ఎంపీ కేశినేని శివనాథ్ రాజ్యసభ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబుతన సహచర ఎంపీలతో కలిసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, , అప్పల నాయుడు, బస్తిపాటి నాగరాజు,ఎమ్. భరత్, లావు కృష్ణదేవరాయలు, పార్థసారధి, అంబికా లక్ష్మీనారాయణ, దగ్గుమల్ల ప్రసాద్ రావు, టిడిపి సీనియర్ నేతలు కంభంపాటి రామ్మోహన్ రావు, కనకమేడల రవీంద్ర కుమార్ లతో తదితరులు పాల్గొన్నారు

# భూసేకరణకు అంతే లేదా...

**విజయవాడ :** ప్రభుత్వం పారదర్శకంగా ఉండాలి. ప్రజలకు తాము తీసుకుంటున్న నిర్ణయాలను వివరించాలి. గోప్యంగా ఉంచితే అనేక అనుమానాలు బయలుదేరతాయి. రాజధాని అమరావతి విషయంలోనూ ఇదే జరుగుతుంది. గతంలో మొదటిదశలో రైతుల నుంచి సేకరించిన 34 వేల ఎకరాలు, ప్రభుత్వానికి సంబంధించిన భూములు మొత్తం యాభై నాలుగు వేల ఎకరాలున్నాయి. అయితే ఈ యాభై నాలుగు వేల ఎకరాల్లో కేవలం ఏడు వందల ఎకరాలు మాత్రమే మిగిలాయని ప్రభుత్వం చెబుతుంది. మరొకసారి రెండో విడత భూసేకరణకు సిద్ధమయింది. దీంతో అనేక అనుమానాలు ప్రజలు, రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. అయితే ప్రధాన మీడియాల్లోనూ, సోషల్ మీడియాల్లోనూ అనేక రకాలుగా ప్రచారం జరుగుతుంది. కప్పి ఉంచడం వల్ల రెండో విడత సమీకరణపై పడే అవకాశముంది.రాజధాని పేరుతో సేకరించిన తొలివిడత 54 వేల ఎకరాల్లో రాజధాని ఎక్కడ అన్నది చెప్పాలన్నది ప్రజల నుంచి వినిపిస్తున్న ప్రశ్న. ముంబయి ఛత్రపతి విమానాశ్రయం 1850 ఎకరాల్లో ఉంటే అమరావతికి ఐదు వేల ఎకరాలు ఎందుకన్న ప్రశ్న తలెత్తుంది. పైసా తీసుకోకుండా రాజధాని కోసం రైతులు భూములు ఇస్తే పప్పు బెల్లాలుగా ఇష్టమొచ్చినట్లు పంపిణీ చేయడం ఏంటన్న ప్రశ్న తలెత్తుంది. ఇంజినీరింగ్ కళాశాలలకు ఎకరం యాభై లక్షలకు కేటాయించినా కనీసం రాజధాని రైతుల పిల్లలకు ఆ కళాశాలల్లో రాయితీ కూడా ఇవ్వడం లేదు. తామిచ్చిన భూముల్లోనే తమపై పెత్తనం ఎందుకని కొందరు రైతులు ప్రశ్నిస్తున్నారు. మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు. 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు. వారికి ఇచ్చిన ప్లాట్లకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా రెండో విడత భూసమీకరణకు ప్రభుత్వం ఎందుకు సిద్ధమవ్వాలని వారు ప్రశ్నిస్తున్నారు.ఒకవైపు తమ సమస్యలు పదకొండేళ్ల నుంచి అలాగే ఉన్నా, మరికొందరిని బలి చేయడానికి ఎందుకు నిర్ణయాలు తీసుకుంటారని రాజధాని రైతులు ప్రశ్నిస్తున్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు కూడా ఇదే ప్రశ్నను లేవనెత్తారు. రాజధానికి రెండో విడత భూసమీకరణకు భూములిచ్చి తొలి విడత ఇచ్చిన రైతులకు అన్యాయం చేయవద్దని ఆయన కోరుతున్నారు. అసలు యాభై నాలుగు వేల ఎకరాలకు ఎవరెవరికి ఇచ్చారని శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా ఒకటి అభివృద్ధి జరిగిన తర్వాత మరొక దానిని అభివృద్ధి చేయడం కోసం సేకరించాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆ పనిచేయకుండా రాజధాని నిర్మాణానికి ఎన్ని వేల ఎకరాలు కావాలో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు.మొదటి దశలో ఇచ్చిన భూముల్లో డిజైన్లు వేసి రాజధాని నిర్మాణానికి ఓకే అని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు తాజాగా మలి విడత భూసమీకరణకు తాము ఎందుకు సహకరించాలన్న ప్రశ్న రైతుల నుంచి సూటిగా వినిపిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం పారదర్శకంగా రాజధాని భూముల విషయంలో వ్యవహరించాలని కోరుతున్నారు. అలాగని ముందుకు వెళితే తాము న్యాయస్థానాలను ఆశ్రయించక తప్పదని వడ్డే శోభనాద్రీశ్వరరావు లాంటి రైతు సంఘాల నేతలు హెచ్చరిస్తున్నారు. ఏ రాష్ట్రంలోనైనా విమానాశ్రయం ముప్ఫయి నుంచి నలభై కిలోమీటర్ల దూరంలో ఉంటుందని, కానీ రాజధాని నడిబొడ్డులో



విమానశ్రయం నిర్మాణం అవసరమా? ఇక గన్నవరం విమానాశ్రయాన్ని ఏం చేయనున్నారో చెప్పాలంటూ నిలదీస్తున్నారు. మొత్తం మీద రెండో విడత భూసమీకరణ మాత్రం ప్రభుత్వానికి అంత తేలికగా కనిపించడం లేదు.

**తప్పు పడుతున్న వైసీపీ, కాంగ్రెస్**

అమరావతి రెండో విడత ల్యాండ్ పూలింగ్ వద్దని కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ షర్మిల స్పష్టం చేసారు. రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ మాఫియా జరుగుతోందన్నారు. విజయవాడలో మీడియాతో మాట్లాడిన ఆమె మొదటి దశలో 25 గ్రామాల నుంచి 34 వేల ఎకరాలు తీసుకున్నారు.. 29 వేల మంది రైతులు భూములు ఇచ్చారు. ఇది కాకుండా ప్రభుత్వ భూములు కలుపుకునే 54 వేల ఎకరాలు ఉందన్నారు. 11 ఏళ్లుగా అమరావతికి రూపు లేదు. ఒక్క కిలోమీటర్ అభివృద్ధి కూడా జరగలేదు. 54 వేల ఎకరాల్లో అమరావతి నిర్మాణం జరిగినట్లు బిల్డప్ ఇస్తున్నారని ఆరోపించారు. తీసుకున్న 54 వేల ఎకరాల సంగతి ఏంటి ? మీరు చెప్పిన అభివృద్ధి ఎక్కడ ? రెండో విడత భూములు 16 వేల ఎకరాలు ఇప్పుడు ఎందుకో చెప్పాలని డిమాండ్ చేసారు. అమరావతి రైతులను చంద్రబాబు బెదిరిస్తున్నారని.. అమరావతి అంతర్జాతీయ నగరం కావాలంటే రెండో విడత కావాలని బ్లాక్ మెయిల్ చేస్తున్నరని మండిపడ్డారు. అమరావతి మున్సిపల్ సిటీగా కావాలా...గ్లోబల్ సిటీగా కావాలని అడగడం విడూరం ప్రపంచంలోనే గ్లోబల్ సిటీ అన్నప్పుడు మున్సిపాలిటీ అని అర్థం కాలేదా అని ప్రశ్నించారు. 29 వేల మంది రైతులను మీరు వెన్నుపోటు పొడుస్తున్నారు.. 34 వేల ఎకరాలు ఇచ్చిన రైతుల భూములకు విలువ లేనట్లు మాట్లాడుతున్నారు. రెండో విడత భూములు ఇవ్వక పోతే.. అమరావతి రాజధాని కాదు అని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు. మొదటి దశ భూములకు విలువ ఉండాలి అంటే రెండో విడత ఇవ్వాలి అనడం దుర్మార్గమన్నారు. రెండో విడత భూములు ఇవ్వకపోతే రాజధాని నిర్మాణం జరగదా ? 29 వేల మంది రైతులు మిమ్మల్ని ఏమనుకోవాలి ? మంత్రి నారాయణ కేవలం 700 వందల ఎకరాలు మాత్రమే మిగిలింది అని చెప్పారట .. 54 వేల ఎకరాల్లో 700 ఎకరాలు మిగలడం ఏంటని ప్రశ్నించారు. చేసిన భూ కేటాయింపులకు ఎంత ఆదాయం...ఎన్ని ఉద్యోగాలు వస్తాయి ? ఈ వివరాలు అన్ని ఎందుకు దాచి పెడుతున్నారో చెప్పాలన్నారు. ప్రపంచ దేశాల్లో ఒలంపిక్స్ నిర్వహించిన బీజింగ్,లండన్ దేశాల్లో చూస్తే 150 ఎకరాల్లో దాటలేదు. ఇక్కడ స్పోర్ట్ సిటీకి 2500 ఎకరాలు ఎందుకో చెప్పాలన్నారు. విశాఖ అఎఎ సమ్మిట్ లో వచ్చిన పెట్టుబడులు 13 లక్షల కోట్లు ఇందులో 90 శాతం విశాఖలోనేనని గుర్తు చేశారు. మొదటి విడత రైతులకు న్యాయం చేయని వాళ్ళు..రెండో విడత రైతులకు ఎలా చేస్తారో చెప్పాలన్నారు. రాజధాని నిర్మాణం కేంద్రం బాధ్యత అయినప్పుడు ఇన్ని లక్షల కోట్లు ఎందుకు అప్పు చేస్తున్నారు ? . సెల్ఫ్ ఫైనాన్స్ సిటీ అని చెప్పి భూములు ఎందుకు అమ్మాలని చూస్తున్నారు వెంటనే శ్వేత పత్రం ప్రకటించాలని డిమాండ్ చేశారు. వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు కూడా ల్యాండ్ పూలింగ్ ను వ్యతిరేకించారు. అమరావతి రాజధాని అభివృద్ధిని 'మెగా సీరియల్'లా నడుపుతూ రైతుల భూములపై దోపిడీ చేస్తున్నారని ఆరోపణలు చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన, అమరావతికి అసలైన 'విలన్' చంద్రబాబు నాయుడేనన్నారు. పదేళ్ల క్రితం చంద్రబాబు 'ప్రపంచస్థాయి రాజధాని' నిర్మిస్తామని ప్రగల్భాలు పలికి, రైతులను మోసం చేశారు. ఏపీకి ప్రపంచ స్థాయి రాజధాని అవసరం లేదన్నారు. ఇప్పటికీ తొలి విడత భూములకు పూర్తిగా రిటర్నబుల్ ప్లాట్లు ఇవ్వలేదన్నారు. రైతులు అడిగితే అధికారులు అవమానపరుస్తున్నారు. 18 నెలల్లో రాజధాని ప్రాంతంలో తట్టెడు మట్టి ఎత్తలేదని అంబటి ఆరోపించారు. అమరావతిలో ఒక్క శాశ్వత భవనం కూడా లేదని, చంద్రబాబు నిర్మించినవన్నీ తాత్కాలికమేనని అంబటి రాంబాబు చెప్పారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే భూముల ధరలు పెరుగుతాయని ప్రచారం చేశారని, కానీ ఇప్పుడు రియల్ ఎస్టేట్ పడిపోయిందన్నారు

# ఇక పెరిగేది ఎప్పుడూ...

**విశాఖపట్టణం :** దేశంలో బీజేపీకి బలమైన నాయకత్వం ఉంది. మోదీ, అమిత్ షా వంటి వారు ఎప్పటికప్పుడు రాజకీయ వ్యూహాలను రచించుకుంటూ పార్టీని అన్ని రాష్ట్రాల్లో గెలుపు దిశగా తీసుకెళుతున్నారు. కానీ ఆంధ్రప్రదేశ్ మాత్రం మోదీ, అమిత్ షా చేతుల్లో లేదని వారికీ అర్థమయింది. ఇక్కడ రాష్ట్ర స్థాయి నేతలు ఎవరూ పెద్దగా పార్టీని బలోపేతం చేసే ప్రయత్నం చేసేందుకు ప్రయత్నించరు. గత కొన్ని దశాబ్దాల నుంచి బీజేపీకి ఏపీలో పట్టు లేదు. ఒంటరిగా పోటీ చేస్తే సింగిల్ డిజిట్ ఓటింగ్ శాతానికి మాత్రమే పరిమితమవు తుంది. అందుకే టీడీపీ, జనసేన అండతోనే పార్లమెంటు స్థానాలయినా, అసెంబ్లీ సీట్లయినా గెలిచింది. బీజేపీ నేతలు తమ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమవుతున్నారన్న విమర్శలు ఇప్పటి నుంచి కాదు ఎప్పటి నుంచో వినిపిస్తున్నాయి.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు కానీ, విభజన తర్వాత కానీ బీజేపీ ఏపీలో ఏదైనా బలపడిందా? అంటే లేదనే సమాధానమే వస్తుంది. పోనీ నాయకత్వం సరైనది లేదా? అంటే ఎందుకు లేరు.. ముప్పవరపు వెంకయ్య నాయుడు నుంచి కంభపాటి హరిబాబు, సోము వీర్రాజు, పురంద్రీశ్వరి.. నేడు మాధవ్ ఇలా రాజకీయాల్లో పట్టున్న వారే. కొంత జనాకర్షణ కలిగిన నేతలే. సామాజికవర్గం అండగా ఉన్న లీడర్లే. కానీ ఏ నియోజకవర్గంలోనూ ఒంటరిగా గెలిచేటంతగా పార్టీని తీసుకెళ్లలేకపోవడానికి కారణాలపై ఇంత వరకూ కమలం పార్టీలో అంతర్మథనం జరగలేదు. పొరుగున ఉన్న తెలంగాణలో ఒంటరిగా బీజేపీ బలపడుతున్నప్పటికీ ఆంధ్రప్రదేశ్ లో మాత్రం ఇంత వరకూ ఒక్క పర్సెంట్ కూడా ఎదగలేదన్నది యదార్థం.దీనిపై కేంద్ర



నాయకత్వం కూడా ఒకింత సీరియస్ గానే ఉందని తెలిసింది. కేంద్ర మంత్రి పదవులు, రాష్ట్రంలో మంత్రి పదవులు, గవర్నర్ గిరీ కట్టపెట్టినా ఏ మాత్రం ఫలితం ఎందుకు ఉండలేదని జాతీయ స్థాయి నాయకత్వంలో చర్చ ప్రారంభమయినట్లు తెలిసింది. ఎప్పటికీ ఇతరులపై ఆధారపడి ఎన్నేళ్లు రాజకీయాలు చేయాలన్న అసహనం కూడా అగ్రనాయకత్వం వ్యక్తం చేస్తున్నట్లు కనపడుతుంది. అందుకే బీజేపీ కేంద్ర నాయకత్వం ఏపీని తమ జాబితా నుంచి తొలగించినట్లేనని భావిస్తుంది. అలాగని పార్టీని పూర్తిగా వదిలేయడం మంచిది కాదని, త్వరలోనే కేంద్ర నాయకత్వం రాష్ట్ర నాయకులను పిలిచి క్లాస్ పీకే అవకాశాలు కూడా లేకపోలేదన్నది హస్తిన వర్గాల ద్వారా అందుతున్న సమాచారం. మరి ఇప్పటికైనా బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో కదలిక వస్తుందా? లేదా? అన్నది చూడాలి.

## స్థానిక ఎన్నికలకు దూరమేనా

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు కనిపించడం లేదు. మరో రెండు నెలలు మాత్రమే ఎన్నికలకు సమయం ఉంది. జవరి లో ఆంధ్రప్రదేశ్ లో స్థానిక సంస్థల ఎన్నికలు ఉంటాయి. అయితే స్థానిక సంస్థల ఎన్నిలకు పార్టీ శ్రేణులను సమాయత్తం చేసే దిశగా మాత్రం జగన్ ఏ మాత్రం ఫోకస్ పెట్టలేదు. స్థానికసంస్థల ఎన్నికల్లో ఎటూ అధికార పార్టీకి అనుకూలంగా ఫలితాలు ఉంటాయని భావించి వాటిని వదిలేశారా? అన్న అనుమానం వ్యక్తమవుతుంది. నిజానికి స్థానికసంస్థల ఎన్నిలకు ముందస్తు ప్రిపరేషన్ చేసుకోవాలంటే తొలుత నియోజవర్గాల వారీగా సమీక్షలు నిర్వహించాలి. అనేక నియోజకవర్గాల్లో ఇప్పటికీ పార్టీకి ఇన్ ఛార్జులు లేరు.అంటే జగన్ స్థానిక సంస్థల ఎన్నికలపై సీరియస్ గా లేనట్లే కనిపిస్తుంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన తర్వాత మాత్రమే తమ ఓటు బ్యాంకు, పార్టీ క్యాడర్ గ్రామ, మండల, మున్సిపాలిటీ, కార్పొరేషన్ స్థాయిలో స్థిరపడుతుందని జగన్ భావిస్తున్నప్పటికీ ఇప్పటి నుంచే ఎందుకన్న ధోరణిలో జగన్ ఉన్నట్లు కనిపిస్తుంది. జగన్ స్థానిక సంస్థల ఎన్నికల కోసం జిల్లాల పర్యటనలు చేయాల్సిన అవసరం లేదు. అలాగని ఊరికే కూర్చోకూడదు. ముందుగా నియోజకవర్గాల్లో ఇన్ ఛార్జులను నియమించడంతో పాటు లోకల్ ఎన్నికలకు సంబంధించి తన మనసులో ఉన్న మాటలను నియోజకవర్గాల ఇన్ ఛార్జులకు చెప్పాలి. అప్పుడే అభ్యర్థుల ఎంపికలో ఒక స్పష్టత ఉంటుంది.అభ్యర్థుల ఎంపిక స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకం. తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో కూర్చుని అభ్యర్థులను నిర్ణయించలేరు. అలాగని ఎన్నికలు జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద క్యాడర్ బలంగా నిలబడాలంటే జగన్ స్వయంగా రంగంలోకి దిగి ముఖ్యమైన కార్యకర్తలతో సమావేశం కావాల్సి ఉంటుంది. కానీ వైసీపీ ఓటమి పాలయి రెండేళ్లవుతున్నా ఇప్పటి వరకూ అలాంటి చర్యలు తీసుకోలేదు. కొన్ని పర్యటనలకు వెళుతున్నా.. జనం, క్యాడర్ భారీగానే వస్తున్నప్పటికీ వారు ఎన్నికల సమయం ఉండేవరకూ జగన్ వారితో ముఖాముఖి మాట్లాడుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి పనులను కూడా చేపట్టకపోతే కార్యకర్తలు పోలింగ్ కేంద్రాల వద్ద నిలబడటానికి కూడా రారు.

## విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తున్నాం

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. "ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్న ఏకైక ప్రభుత్వమిది. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించే సౌకర్యం కల్పించాం. ఇంట్లో ఎంతమంది పిల్లలున్నా తల్లికి వందనం అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీలు ఇస్తే.. అవి అసాధ్యమన్నారు. వాటిని సక్సెస్ చేశాం. 18 నెలల్లో పింఛన్ల కోసమే రూ. 50వేల కోట్లు ఖర్చు పెట్టాం. ఐదేళ్లలో రూ. 1.65లక్షల కోట్లు పింఛన్లకు ఖర్చు చేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో పింఛన్ల ఖర్చు లేదు. ఒకప్పుడు ఒక నెల పింఛను తీసుకోకపోతే వాటిని ఇచ్చేవారు కాదు. ఇప్పుడు 2,3 నెలల పింఛను ఒకేసారి తీసుకునే వెసులుబాటు కల్పించాం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా హామీలు అమలు చేస్తున్నాం. "మహిళలకు స్త్రీశక్తి ద్వారా ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాం. రైతాంగం ఆదాయం మెరుగవ్వడం కోసం పంచసూత్రాలు అమలు చేస్తున్నాం. త్వరలో చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం. పోలవరం కుడి కాలువ ద్వారా ఈ ప్రాంతానికి నీళ్లు ఇస్తాం. తద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతు సేవా కేంద్రాల ద్వారా ఏయే పంటలు వేయాలి? ఏ మందులు వాడాలి? నీటి సంరక్షణ తదితర వివరాలు తెలియజేస్తాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన మాట ఇచ్చాం. చేసి చూపుతున్నాం. ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు ఏర్పాటు చేస్తున్నాం. మహిళలను ప్రోత్సహిస్తున్నాం. రాయితీలు ఇస్తాం. ప్రతి జిల్లాల్లో పరిశ్రమలు రావాలి.. కుటుంబానికో పారిశ్రామికవేత్త రావాలి. వ్యవసాయానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూనే పరిశ్రమలు తీసుకొస్తాం. కొల్లేరు సరస్సు సమస్య.. ఎన్నో ఏళ్ల నుంచి ఉంది. దానికి పరిష్కారం చూపుతాం. 2027 గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేసి జాతికి అంకితమిస్తాం. అమరావతి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 2028 నాటికి మొదట దశ పనులు పూర్తవుతాయి. ప్రపంచంలోనే ఇదొక సుందర రాజధాని అవుతుంది. రోడ్ల విషయంలో సమస్యలున్నాయి. జనవరిలోపు రోడ్లపై ఉన్న గుంతలు పూడుస్తామని హామీ ఇస్తున్నా. పవన్ కల్యాణ్ ఒక మాట పదేపదే చెబుతుంటారు. మరో 15 ఏళ్లు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండాలని అంటుంటారు"అని చంద్రబాబు తెలిపారు.

## త్వరలో నంది అవార్డులు !

-మొదటిపేజీ తరువాయి

మారియట్ హెూటల్ లో సోమవారం, మంగళవారం జరుగుతున్న ప్రతిష్టాత్మక 'సీఐఐ బిగ్ పిక్చర్ సమ్మిట్ %-% 2025' లో రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖా మంత్రి కందుల దుర్గేష్ కీలక ప్రసంగం చేశారు. ఏపీలో సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని ఆవిష్కరించడానికి వేగంగా పని చేస్తున్నామని తెలిపారు. ఇది ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు తెలుగు సినిమా పరిశ్రమను బలోపేతం చేయడానికి ఉద్దేశించిన ఒక విజనరీ డాక్యుమెంట్ అని అభివర్ణించారు.భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగంలో పెట్టుబడులు పెడితే అవసరమైన ప్రోత్సాహం, భరోసా కల్పిస్తామని, కలిసి పనిచేద్దామని ఇన్వెస్టర్లకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, హిందీ తర్వాత భారతదేశంలో తెలుగు సినీ పరిశ్రమ రెండవ అతిపెద్దదిగా నిలిచిందన్నారు. ఇది జాతీయ చలనచిత్ర పరిశ్రమకు దాదాపు 20% వాటాను అందిస్తోందని స్పష్టం చేశారు. 'బాహుబలి, ఆర్ఆర్ఆర్, కల్కి 2898 ఏడీ, పుష్ప సిరీస్ లు, సలార్, ఓజీ' వంటి ప్రపంచ స్థాయి సినిమాలు కథాకథనం, విజువల్ ఎఫెక్ట్స్, నిర్మాణ నాణ్యతలో అద్భుతంగా ఉండి బాక్సాఫీస్ కలెక్షన్లలో కొత్త బెంచ్‌మార్క్‌లను సెట్ చేసి తెలుగు సజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయని, తెలుగు సినిమాను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చాయని తెలిపారు. చేశాయన్నారు.తమిళనాడు తర్వాత అత్యధికంగా ఏపీలో 1,103 స్క్రీన్లు ఉన్నాయని, ఈ రంగానికి తమ ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని మంత్రి దుర్గేష్ హామీ ఇచ్చారు. భారతదేశ మీడియా, ఎంటర్ టైన్ మెంట్ రంగ భవిష్యత్తు శక్తివంతంగా ఉందని, డిజిటల్‌గా, ప్రపంచవ్యాప్తంగా తమ రంగం విస్తరించి ఉందని ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ఈ పరివర్తనలో ముందంజలో ఉండటానికి కతనిశ్చయంతో ఉందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఈ నేపథ్యంలో ఏపీని దేశంలోనే సినిమా షూటింగ్‌లకు అత్యంత అనుకూలమైన రాష్ట్రంగా మారుస్తామని స్పష్టం చేశారు. ప్రొడక్షన్ నుండి ఎగ్జిబిషన్ వరకు పరిశ్రమను బలోపేతం చేసేందుకు సమగ్రమైన కొత్త 'ఫిల్మ్ టూరిజం పాలసీ'ని త్వరలో ఆవిష్కరిస్తామని తెలిపారు.ఇంటిగ్రేటెడ్ ఫిల్మ్ సిటీలు, ఆధునిక స్టూడియోలు, డబ్బింగ్ మరియు రీ%-%రికార్డింగ్ సౌకర్యాలు నిర్మించే వెంచర్లకు ప్రభుత్వం సంపూర్ణ మద్దతు ఇస్తుందని భరోసానిచ్చారు. షూటింగ్‌ల కోసం ప్రభుత్వ, బహిరంగ ప్రాంతాల్లో అనుమతులు వేగంగా, పారదర్శకంగా, అవాంతరాలు లేకుండా లభిస్తాయని వెల్లడించారు. రాష్ట్ర కళాకారులు, సాంకేతిక నిపుణులను గౌరవించేందుకు ప్రతిష్టాత్మక నంది అవార్డులు, నంది నాటకోత్సవాలను త్వరలో పునరుద్ధరిస్తామని ప్రకటించారు. సినిమా రంగ మౌలిక సదుపాయాల బలోపేతంపై క్యూబ్ సినిమా ఫౌండర్ సెంథిల్ కుమార్, కేంద్ర సమాచార, ఫిల్మ్, బ్రాడ్ కాస్టింగ్ జాయింట్ సెక్రటరీ డా. అజయ్ నాగభూషణ్, భారతీయ నటులు, నిర్మాత ప్రొసెంజిత్ ఛటర్జీ, స్టోరీ రైటర్, ప్రొడ్యూసర్ కె. రవి, ఇండియన్ మోషన్ పిక్చర్ ప్రొడ్యూసర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అభయ్ కుమార్ సిన్హా తదితర ప్యానలిస్ట్ లకు టూరిజం ఎండీ, ఏపీటీఏ సీఈవో ఆమ్రపాలి కాట ఫీచర్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

## పండుగల సీజన్ వస్తోంది

-మొదటిపేజీ తరువాయి

ఆలయ నిర్వాహకులు చేపడుతున్న చర్యల గురించి ముందుగా అధికారులకు తెలియజేయాలని ఆదేశిస్తూ చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే భక్తుల రద్దీ నియంత్రణకు ముందుస్తుగా పోలీసుల అనుమతి తీసుకుని, అక్కడ తగిన బందోబస్తు ఏర్పాటు చేసేలా చూడాలన్నారు. తద్వారా ఆలయాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి ఆస్కారం లేకుండా నిరోధించాలని అధికారులకు సూచించారు. వైకుంఠ ఏకాదశి, ధనుర్మాసం తదితర పర్వదినాలు, పండుగల వేళల్లో ఆలయాలకు వచ్చే భక్తులు రద్దీ నియంత్రణకు, ఆలయ నిర్వాహకులు, ధర్మకర్తలు చేపట్టాల్సిన చర్యలకు సంబంధించి ఒక నిబంధనావళిని రూపొందించి అన్ని ప్రైవేటు ఆలయాలకు జారీ చేయాలన్నారు. ప్రైవేటు ఆలయాలు తమ పరిధి కాదనే నిర్లక్ష్యం అధికారుల్లో ఉండకూడదన్నారు. ప్రైవేటు ఆలయాల నిర్వహణ బాధ్యత ప్రైవేటు ఆలయ నిర్వాహకులు, ఆలయ ధర్మకర్తలదే అయినప్పటికీ, రద్దీ సమయాల్లో ఆయా ఆలయాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఆలయాల్లో పరిశుభ్రతకు పెద్ద పీఠ వేయాలని విజయానంద్ ఆదేశించారు. భక్తుల రద్దీ సమయాల్లో ఆలయాల్లో పారిశుధ్యలోపం రాకుండా, తొక్కిసలాటలకు ఆస్కారం లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**రబీకి ఎరువుల కొరత ఉండదు**

రబీ సీజన్‌కు ఎరువుల కొరత ఉండకుండా అధికారులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని విజయానంద్ వ్యవసాయశాఖ అధికారులకు సూచించారు. దీనిపై వ్యవసాయశాఖాధికారులు స్పందిస్తూ ఇప్పటికే ఎక్కడా కూడా ఎరువులు కొరత లేకుండా చేశామని, రైతులకు ఎరువులు సమద్ధిగా లభిస్తున్నాయని తెలిపారు. వచ్చే రబీ సీజనలో రైతులకు సమద్ధిగా ఎరువులు లభ్యమయ్యేలా చర్యలు తీసుకున్నామని, రబీ సీజన్‌లో ఎరువుల కొరత అనే సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

## బాధితులకు మంత్రి లోకేష్ భరోసా

-మొదటిపేజీ తరువాయి

మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. వివిధ దేవాలయాల్లో సంప్రదాయ నిత్య కైంకర్య సేవలు, పూజల కోసం.. నాదస్వరం, డోలు, శతి, తాళం నేర్చుకుని, వివిధ కోర్సుల్లో ఉత్తీర్ణులై, డిప్లమో అర్హత కలిగిన పూర్వ విద్యార్థులకు ఆయా పోస్టుల్లో అవకాశం కల్పించడంతో పాటు వయస్సు సడలింపు ఇవ్వాలని కోరారు. గత 70 ఏళ్లుగా బంజరు భూముల్లో నివాసం ఉంటున్న తమకు ఇంటి పట్టాలు మంజూరు చేసి అండగా నిలవాలని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేటకు చెందిన గ్రామస్థులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. అన్నమయ్య జిల్లా ముదివేడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన కోటావూరులో 60 కుటుంబాలు భూములు, ఇళ్లు కోల్పోయాయని.. బాధితుల సమస్యలు పరిష్కరించడంతో పాటు త్వరతగతిన నష్టపరిహార నిధులు మంజూరుకు చర్యలు తీసుకోవాలని ముంపు గ్రామ రైతులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. గత టీడీపీ సానుభూతిపరుడిననే కక్షతో వైసీపీ పాలనలో తనపైన, తన కుటుంబంపైన 42 అక్రమ కేసులు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేశారని, విచారించి తగిన న్యాయం చేయాలని చిత్తూరు జిల్లా రామకుప్పం మండలం గోవిందపల్లికి చెందిన మహాదేవి జయశంకర్ మంత్రి నారా లోకేష్ ను కలిసి కోరారు. ఆయా విజ్ఞప్తులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని మంత్రి లోకేష్ భరోసా ఇచ్చారు.

# లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ

**- : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**

**- బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్..**





**అంకుశం న్యూస్ ఇప్పుడు అనంతపురం, డిసెంబర్ 01 :** - బుక్కరాయసముద్రం మండలంలోని రేకులకుంట గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొని స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో 1వతేదీ పెన్షన్ వస్తోందా, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారా, మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, తదితర వివరాలను ఆరా తీశారు. 1వతేదీ పెన్షన్ వస్తోందని, సచివాలయ సిబ్బంది ఇంటి వద్దకే వచ్చి పెన్షన్ ఇస్తున్నారని, పెన్షన్ డబ్బులు తమకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి నెలా ఒకటవ తేదీన లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరుగుతోందని పేర్కొన్నారు. జిల్లాలో సజావుగా పెన్షన్ల పంపిణీ చేపట్టడం జరుగుతోందని తెలిపారు. పెన్షన్ల పంపిణీ పూర్తి స్థాయిలో చేపట్టేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజలు పలు సమస్యలను తెలియజేయగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసరి సునీత, తహసీల్దార్ శ్రీధర్ మూర్తి, ఎంపిడిఓ సాల్మన్, డిప్యూటీ ఎంపిడిఓ సదాశివ, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి - విజయవాడ మధ్య బోయింగ్ వైడ్-బాడీ విమానాలు నడపాలి

**- కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు ను కోరిన ఎంపీ కేశినేని శివనాథ్, ఎంపీ జి.ఎం. హరీష్**

**- అధికారులతో మాట్లాడి మూడు రోజుల్లో సమస్యలను పరిష్కరిస్తానని కేంద్ర మంత్రి కె.రామ్మోహన్ నాయుడు హామీ**



**అంకుశం ప్రతినిధి విజయవాడ డిసెంబర్ 1:** సోమవారం పార్లమెంట్ లో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు గారి కార్యాలయంలో ఆయన్ను కలిసి విజయవాడ, రాజమండ్రి విమానశ్రయంలో ప్రయాణీకులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.

విజయవాడ -హైదరాబాద్ మధ్య డొమిస్టిక్ విమాన సర్వీసులు వున్నప్పటికీ, వాటి టిక్కెట్ ధరలు రూ.18 వేల నుంచి 20 వేల వరకు వుండటం, ఆ ధర చెల్లించి కొనేందుకు సిద్దమైనా సీట్లు అందుబాటులో వుండటం లేదనే సమస్యను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు గారికి ఎంపీ కేశినేని శివనాథ్ గారు తెలియజేశారు. ఆర్థిక భారానికి తోడు ఈ మార్గంలో సీట్లు అందుబాటులోకి లేకపోవటంతో ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతారని వివరించారు. విజయవాడ-సింగపూర్ మధ్య అంతర్జాతీయ విమాన ప్రయాణం టిక్కెట్ ధర సుమారు రూ.7 వేలుకే లభిస్తుందని తెలిపారు.

ఎ.టి.ఆర్ విమానాల్లో లగేజీ సామర్థ్యం తక్కువగా వుండటంతో ప్రయాణీకులు లగేజీ వేరే విమానాల ద్వారా పంపించటం జరుగుతుందన్నారు.. ఇందువల్ల ముఖ్యంగా విదేశాలకు వెళ్లే ప్రయాణీకులు తీవ్రంగా ఇబ్బంది పడటంతో పాటు, ప్రయాణీకులు సరైన సమయంలో కనెక్టివిటీ విమానాలు అందుకోలేకపోవటం, వారి కార్యక్రమాలకు ఆలస్యంగా హాజరు కావటం జరుగుతోందని తెలిపారు..కాబట్టి ప్రయాణీలకు సౌకర్యం కోసం విజయవాడ -హైదరాబాద్, రాజమండ్రి - విజయవాడ మధ్య ఎ.టి.ఆర్ విమాన సర్వీసులు కాకుండా బోయింగ్ వైడ్-బాడీ మోడల్స్ విమాన సర్వీసులు నడిపించాలని కోరారువిజయవాడ నుంచి విదేశాలకు వెళ్లే ప్రయాణీకులు ఎక్కువగా వుండటం వల్ల ఇంటర్నేషనల్ కనెక్టివిటి వుండే విధంగా ముంబయి, ఢిల్లీ విమానాశ్రయాలకు (ఎరైవల్, డిపార్చర్) విమాన సర్వీసులను నడపాలని కూడా కోరటం జరిగింది.

గన్నవరం విమానాశ్రయంలో నేషనల్ టెర్మినల్ ప్రారంభం అయ్యే లోపు నేషనల్ కనెక్టివిటి పెరిగేందుకు విజయవాడ నుంచి వారణాసి, అహ్మదాబాద్, పుణే, కొచ్చిన్, గోవా విమాన సర్వీసులు నడిపించాలని కోరారు. నేషనల్ కనెక్టివిటి పెంచితే ప్రయాణీకులకు ఎంతో సౌకర్యంగా వుంటుందని వివరించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన ఈ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి మూడు రోజుల్లో పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్డీయే కూటమి అధికారంలో వచ్చిన దగ్గర నుంచి తిరుపతి, విజయవాడ, రాజమండ్రి, వైజాగ్ ప్రాంతాలకు పెద్ద విమానాలు ఇవ్వటం జరిగిందన్నారు. అలాగే విజయవాడ నుంచి ఢిల్లీకి విమాన సర్వీసులు పెంచటం జరిగిందని, ముంబయికి రెండు విమానాలు ఇవ్వటం జరిగిందన్నారు. అమరావతి రాజధాని ప్రాంతంలోని విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం తో పాటు భోగాపురం విమానాశ్రయం వేగవంతంగా నిర్మాణ పనులు పూర్తిచేయనున్నట్లు తెలిపారు.

# తిరుమల తరహాలో టిటిడి పరిధి లోని ఇతర ఆలయాలలో రుచికరంగా అన్నప్రసాదాలు పంపిణీ

## - టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్



తిరుమల తరహాలో టిటిడి పరిధి లోని ఇతర ఆలయాలలో రుచికరంగా అన్నప్రసాదాలు పంపిణీ - టిటిడి ఈవో శ్రీ అనిల్ కుమార్ సింఘాల్



**అంకుశం న్యూస్ తిరుపతి డిసెంబర్ 1:** తిరుమల తరహాలో టిటిడి పరిధిలోని ఇతర ఆలయాలలో భక్తులకు అన్నప్రసాదాలను రుచికరంగా, శుచికరంగా, నాణ్యంగా అందించాలని టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ అధికారులను ఆదేశించారు. టిటిడిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో సోమవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, టిటిడి ఆధ్వర్యంలోని ఆలయాలలో అన్నప్రసాదాల పంపిణీకి సంబంధించి అన్నప్రసాదాల తయారు చేసే పోటు సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని, అన్నప్రసాదాల పంపిణి పటిష్టంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. టిటిడి ఆలయాలలో ఇప్పటి వరకు పంపిణీ చేస్తున్న అన్నప్రసాదాలపై రోజు వారి నివేదికను తయారు చేయాలన్నారు. టిటిడిలో ఇంకనూ ఎవరైనా అన్య మతస్తులు ఉంటే వారిని గుర్తించి తదుపరి చర్య కొరకు నివేదిక తయారు చేయాలన్నారు. దేశవ్యాప్తంగా టిటిడి పరిధిలో చేరిన చారిత్రాక ఆలయాలకు, ఇతర ఆలయాలకు ఏఏ ఆలయాలకు వేదపారాయణదారులను నియమించాలి, ఎంత మంది అర్చకులను నియమించాలనే అంశంపై సమగ్ర నివేదిక రూపొందించాలని ఆదేశించారు.

టిటిడి పరిధిలో చేరిన ప్రతి ఆలయంపై ప్రామాణిక ఆపరేటింక్ విధానాన్ని (ఎస్.ఓ.పి) రూపొందించి వచ్చే సమావేశానికి నివేదించాలని సూచించారు. పోటు వర్కర్ల పేర్ల స్థానంలో ముఖ్య పాచిక, పాచిక పేర్లను మార్చాలని టిటిడి బోర్డులో నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ అధికారులతో మాట్లాడి వేగంగా పోటు వర్కర్ల పేర్లను మార్చే ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. టిటిడిలోని అర్బన్ డెవలప్మెంట్ సెల్ ను పటిష్ట పర్చేందుకు వీలుగా తగిన సిబ్బంది తో కార్యాచరణ సిద్ధం చేయాలని చీఫ్ ఇంజనీర్ ను ఆదేశించారు. శ్రీనివాస కల్యాణాలను క్రమంగా నిర్వహించేందుకు వీలుగా ముందస్తుగా (క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్ ) ప్రణాళికలు రూపొందించాలన్నారు. తద్వారా భక్తులకు ముందుగానే కళ్యాణం సమాచారం అందడం వలన ఎక్కువ మంది పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందుతారని చెప్పారు. అమరావతిలోని వెంకటపాలెంలో ఉన్న టిటిడి శ్రీ వేంకటేశ్వర ఆలయ విస్తరణ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, 25 ఎకరాలలో ఇదివరకే ఉన్న ఆలయం తో పాటు ఇకపై నిర్మించనున్న కల్యాణ కట్ట, అర్చకులు, సిబ్బంది క్వార్టర్స్, ప్రాకారం, గోపురాలు, పుష్కరిణి, తదితర నిర్మాణాలపై కార్యాచరణ సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి మురళీకృష్ణ, ఎఫ్.ఏ.అండ్ సీఏవో ఓ బాలాజీ, సీఈ టి వి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ల పంపిణీతో అవ్వ తాత కళ్ళల్లో ఆనందం

**- ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**





**అంకుశం న్యూస్ పుట్టపర్తి డిసెంబర్ 1:** సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ రాష్ట్రంలో యువనే విధంగాప్రతినెల ఒకటో తారీఖున ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ తో ప్రతి గ్రామంలో ఉన్న అవ్వ ,తాత కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అన్నారు. సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గం అమడ గురు మండలం ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వయో భారమైన వృద్ధులు ఆ కుటుంబానికి భారం కాకూడదనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రతి అవ్వ ,తాత ,ఒంటరి మహిళలకు ఇంటి పెద్దకొడుకుగా,ఒక అన్నగా అండగా నిలుస్తున్నారని ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఆమడ గూరు మండలంలోనీ మహమ్మదా బాద్,కసముద్రం,సోలుకుంట్ల ,బలకవారిపల్లి ,ఆమడ గూరు,చినగాని పల్లి పంచాయతీలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి వృద్ధులు,వింతతు ,వికలాంగులకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే తో పాటు పుట్టపర్తి నియోజకవర్గం కూటమి పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజానగరం నియోజకవర్గంలో వివిధ గ్రామాల్లో పెన్షన్ల పంపిణీ లో పాల్గొన్న ఎమ్మెల్యేబత్తుల

**- ఉదయం నుండే మొదలైన పెన్షన్ల పంపిణీ కార్యక్రమం..**

**- సీతానగరం మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల..**

**- అప్లై చేసుకున్న కొద్ది రోజుల్లోనే కొత్త పెన్షన్లు అందిస్తున్నాం..**



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 01:** రాజానగరం నియోజకవర్గంలో పలువురు లబ్ధిదారులకు కొత్త పెన్షన్ మంజూరు చేయడం జరిగింది.. నేడు పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో భాగంగా బొబ్బిలంక గ్రామానికి చెందిన లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ అందజేసి, ఏ కష్టం వచ్చినా ఎల్లవేళలా మీకు మేమున్నాం అంటూ భరోసా ఇచ్చిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో పెన్షన్ల పంపిణీలో ఏపీ ప్రభుత్వం ఒక పండుగలా నిర్వహిస్తుందని.. కొత్తగా పెన్షన్ మంజూరు విధానంలో కీలక మార్పులు తీసుకువచ్చి లబ్ధిదారులకు పెన్షన్ అందేలా చేస్తున్నామని.. అంకితభావం, నిబద్ధత ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సొంతమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు, పాల్గొన్నారు.

## “ఎన్టీఆర్ భరోసా” సామాజిక పెన్షన్లు కార్యక్రమంలో భాగంగా మండలానికి సంబంధించి నూతనంగా మంజూరు అయిన వితంతు పెషన్స్ ను అందచేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 01:** అనపర్తి మండలం అనపర్తి సావరంలో “ఎన్టీఆర్ భరోసా” సామాజిక పెన్షన్లు కార్యక్రమంలో భాగంగా అనపర్తి మండలానికి సంబంధించి నూతనంగా మంజూరు అయిన 7 వితంతు పెషన్స్ ను లబ్దిదారులకి అందచేసిన ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ..“ఎన్టీఆర్ భరోసా” పెన్షన్లు పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఇవాళ “ఎన్టీఆర్ భరోసా” పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది.ఈ 17 నెలల కూటమి ప్రభుత్వం పాలనలో ఏ ఒక్క రోజు కూడా ఆలస్యం లేకుండా ఒకటవ తారీఖు ఉదయాన్నే ఈ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా ఈ 17 నెలల కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 50వేల కోట్ల రూపాయలు ఇవాళ ఎన్టీఆర్ భరోసా పెషన్స్ క్రింద ఖర్చు పెట్టడం జరిగింది. ఏదైతే ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు పెన్షన్ ని నాలుగు వేలు చేస్తాను అని హామీ ఇచ్చారో ఆ హామీకి అనుగుణంగా ఈ రోజున ఎటువంటి ఆటంకం లేకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వర్తించడం జరుగుతుంది.ముఖ్యంగా ఒకటవ తేదీన సెలవు రోజు వస్తే ముందు రోజునే పెన్షన్ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది.ఆనాడు వాలంటీర్ల వ్యవస్థ లేకపోతే సాధ్యం కాదు అని అటు కోర్టును గాని,ఎన్నికల కమిషన్ ను కానీ తప్పుదారి పట్టించిన పరిస్థితి మనం చూసాం. ఆరోజు జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ల ద్వారానే సంక్షేమ కార్యక్రమాలు చేయగలమని ఒక తప్పుడు ప్రచారం నిర్వహించడం జరిగింది కానీ ఈ రోజు ఏం జరుగుతుంది వాలంటీర్లు వ్యవస్థ లేకుండానే సచివాలయం యొక్క సిబ్బందితో కూటమి నాయకుల యొక్క సహకారంతో సక్రమంగా మూడు నాలుగు గంటలలో 95% - 96% పెన్షన్ల పంపిణీ కార్యక్రమం సక్రమంగా చేపట్టడం జరుగుతుంది. అదేవిధంగా గతంలో తప్పుడు ధృవీకరణ పత్రాలు ఇచ్చి పెన్షన్లు ఇచ్చారు అనడానికి ఈ గ్రామమే ఉదాహరణ ఈ గ్రామంలో ఒక తప్పుడు లబ్ధిదారుడు 6,000 కి ఏదైతే పెన్షన్ కు అర్హత ఉందో ఆ వ్యక్తికి 15 వేల రూపాయలు పెన్షన్ను ఇవ్వాలని ఆరోజు ఒక తప్పుడు ధృవీకరణ పత్రం ఇవ్వడం,ఆ తప్పుడు ధృవీకరణ పత్రంతో 15 వేల రూపాయలు పెన్షన్ మంజూరు చేయటం అధికారులు కూడా ఎవరైతే మెడికల్ %ఆ% హెల్త్ అధికారులు ఉన్నారో వాళు కూడా తప్పుచేసి దాన్ని ఇస్తే,ఆ రోజు కూటమి నాయకులు దానిపైన ఇది తప్పుడు ధ్రువీకరణ పత్రం అని కంప్లైంట్ ఇస్తే దానిపైన నాన యాగి చేశారు. ఒకపక్క తల్లికి వందనం కార్యక్రమం కానీ,మరోపక్క అన్నదాత సుఖీభవ కార్యక్రమం కానీ,స్త్రీశక్తిపథకం కానీ ఇన్ని పథకాలను ఇవాళ అమలు చేయడం జరుగుతుంది. మొన్నటి వరకు ఏమయినాయి సూపర్ సిక్స్ సూపర్ సిక్స్ అని ప్రశ్నించిన నాయకుల నోర్లు మూతపడ్డాయి. ఇవాళ అనవసరమైన విషయాల పైన యాగి చేయడం జరుగుతుంది. ఎవ్వరూ ఏం మాట్లాడినా ఇటువంటి కువిమర్శలు చేసిన ఇవాళ కూటమి ప్రభుత్వం ఒకటే లక్ష్యంతో ముందుకు వెళుతుంది సుపరిపాలన అందించాలి సంక్షేమాన్ని, అభివృద్ధిని మేళవించి ప్రజలకి అందివ్వాలని లక్ష్యంతో ఇవాళ సంస్కరణ దిశగా కూడా ముందుకు వెళుతుంది.దానికి మీ అందరూ సహకరించమని అందరికీ విజ్ఞప్తి చేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి కూటమి నాయకులు,అనపర్తి సావరం కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని ల ఆధ్వర్యంలో ఏయిడ్స్ నివారణ ర్యాలీ



**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 1:** ధర్మవరం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలు, ప్రిన్సిపాల్, బృందం ఆధ్వర్యంలో సోమవారం ధర్మవరం లో ప్రపంచ ఏయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ ఎమ్. వనిత వాణి మాట్లాడుతూ అవగాహన తోనే ఏయిడ్స్ నివారణ సాధ్యం అవుతుందని అందరికి ఆరోగ్యం నినాదం నిజం చేయాలని నేటి యువత అది తెలుసుకోవాలని ఏయిడ్స్ భూతం తరిమి కొట్టాలని అందుకు నేటి యువత సహకరించాలని కోరుతూ ఏయిడ్స్ భూతం దిష్టి బొమ్మ తగుల బెట్టారు. ఈ కార్యక్రమం లో విద్యార్థినిలు పలువురు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న పరిటాల శ్రీరామ్

- ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో ప్రతి పేదవాడి ముఖంలో ఆనందం వెల్లి విరుస్తోంది
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ అందజేస్తాం





**అంకుశం నియోజకవర్గం డిసెంబర్ 1:** పేదవారిసేవ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ధర్మవరం పట్టణం 27 వ వార్డ్ వైయస్సార్ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వార్డులో గల వృద్ధులకు, వితంతువులకు, బెడ్ పేషెంట్లకు పరిటాల శ్రీరామ్ చేతుల మీదగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెన్షన్లు అందుకున్న వృద్ధులు మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడు గారికి జీవితాంతం రుణపడి ఉంటామని వృద్ధాప్యంలో పలు రకాల జబ్బులతో బాధపడుతున్న మాకు 4 వేల రూపాయలు పెన్షన్ ఇవ్వడం ద్వారా షుగర్ మందులకు బిపి టాబ్లెట్ కు ఎంతో ఉపయోగకరంగా ఉందని వృద్ధులు పరిటాల శ్రీరామ్ తో అన్నారు. ఈసందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ కేంద్రంలో మోడీ గారి సహకారంతో నారాచంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ గార్ల నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్స్ అందజేస్తున్నామని శ్రీరామ్ అన్నారు. భవిష్యత్తులో అర్హులైన వారికి కూడా కొత్త పెన్షన్లు అందజేస్తామని ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ తెలియజేశారు.

# చంద్రన్న పాలనలో అనేక. సంక్షేమ పథకాలు

- పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- చెన్నేకొత్తపల్లి మండలం దామాజిపల్లిలో ఇంటింటికి వెల్లి పింఛన్లు పంపిణీ
- ఒక ముఖ్యమంత్రి నేరుగా ఇంటికి వచ్చి పింఛన్ అందిస్తున్నారన్న సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం డిసెంబర్ 1:** రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయనిరాష్ట్రం ఆర్థికంగా ఎన్ని కష్టాల్లో ఉన్నప్పటికీ ఒకటవ తేదీన పింఛన్లు అందిస్తున్న ప్రభుత్వం దేశంలో ఏపీ తప్ప ఎక్కడా లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. చెన్నేకొత్తపల్లి మండలం దామాజిపల్లిలో ఆమె ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేస్తూ వారి స్పందన అడిగి తెలుసుకున్నారు. వారితో మాట్లాడి సంక్షేమ పథకాలు ఏవి అందుతున్నాయి.. ఇంటి వద్దకే వచ్చి అందజేస్తున్నారా లేదా వంటి అంశాల గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఒకటవ తేదీ వచ్చిందంటే పింఛన్ దారుల ఇంటిలో వద్ద ఒక పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు. ఒక ముఖ్యమంత్రి నేరుగా పేదవాడి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేస్తున్నారంటే.. ఈ ప్రభుత్వ చిత్తశుద్ధి ఏంటన్నది అర్థం చేసుకోవచ్చన్నారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు ఘనత అన్నారు. దీంతోపాటు మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వల్ల నిత్యం బస్సుల్లో ప్రయాణిస్తున్న ఒక్కో మహిళకు 3వేల రూపాయలు ఆదా అవుతోందన్నారు. దీనిపై ఎక్కడ చూసినా మంచి స్పందన కనిపిస్తోందన్నారు. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం కింద 14 వేల రూపాయల సాయం అందిందన్నారు. మరో 6వేల రూపాయలు రైతులకు త్వరలోనే అందజేస్తామన్నారు. రంజాన్ కు ముందే ఒక్కో మసీదుకు లక్షా 82వేల రూపాయలు.. ఈ ప్రభుత్వ అందించిందన్నారు. గ్రామస్తులు కొన్ని సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారని.. త్వరలో ఆ పనులు చేపడుతామన్నారు. ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణం త్వరలోనే జరుగుతుందని.. ఇందుకోసం స్థల సేకరణ చేయాలని.. రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే సునీత తెలిపారు....

# రాయలసీమ ప్రాజెక్టుల మీద, ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేయడం మీద సీఎం దృష్టి పెట్టారు

- : గత ప్రభుత్వానికి భిన్నంగా రాయలసీమలో ప్రాజెక్టులను మళ్ళీ పరుగులు పెట్టించే దిశగా ముందుకుపోతున్నాం..
- : రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్
- : ఉరవకొండ మండలంలోని బూదిగవి గ్రామంలో "ఎన్టీఆర్ భరోసా పథకం" కింద స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్..





**అంకుశం న్యూస్ అనంతపురం, డిసెంబర్ 01 :** ఉరవకొండ మండలంలోని బూదిగవి గ్రామంలో సోమవారం "ఎన్టీఆర్ భరోసా పథకం" కింద స్వయంగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను రాష్ట్ర ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామమంతా తిరిగి పెన్షన్లను పంపిణీ చేసి.. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అనంతరం బూదిగవి గ్రామంలో ఆర్.ఎం.ఎస్.ఏ కింద 43.75 లక్షల రూపాయల అంచనాతో నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రారంభోత్సవం కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రారంభించారు. అనంతరం బూదిగవి గ్రామ ప్రాథమిక పాఠశాలను మంత్రి తనిఖీ చేశారు. అంతకుముందు గ్రామంలో శివాలయం, సూర్యనారాయణ స్వామి దేవాలయాల్లో మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- ఈ సందర్భంగా మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ఈ ప్రభుత్వం రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ సమతూకంలో ముందుకు తీసుకుపోవడానికి పూర్తిస్థాయిలో పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ప్రతిరోజు దినదిన గండంగా సాగుతున్న పరిస్థితుల్లో ఎన్డీఏ ప్రభుత్వం దేశ ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో అనేక ప్రాజెక్టులను మంజూరు చేసుకోవడం జరిగిందన్నారు. . ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, తహసీల్దార్ మహబూబ్ భాష, ఎంపిడిఓ రవిప్రసాద్, డిఈ రమణారెడ్డి, ఆయా శాఖల అధికారులు, స్థానిక నాయకులు, ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వికలాంగుల హక్కుల చట్టం ప్రతి శాఖ అధికారి అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్
- వికలాంగుల హక్కుల చట్టం 2016 తెలుగు పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి డిసెంబరు 1:** వికలాంగుల హక్కుల చట్టం 2016 పై ప్రతి శాఖ అధికారి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యాంప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్,శ్రీ సత్యసాయి జిల్లా వారి ఆధ్వర్యంలో వికలాంగుల హక్కుల చట్టం - 2016 తెలుగు అనువాద పుస్తకాన్ని అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... దివ్యాంగుల హక్కులను రక్షించడం మరియు ప్రోత్సహించడం లక్ష్యంగా వారికి అర్థమయ్యేలా వికలాంగుల హక్కుల చట్టం - 2016 తెలుగు అనువాద పుస్తకాన్ని తయారు చేయడంతో ఇది దివ్యాంగులకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అలాగే జిల్లా అధికారులు అందరూ ఈ యొక్క చట్టాన్ని అమలు చేయాలని,అలాగే విభిన్న ప్రతిభా వంతులకు అనుకూలంగా ప్రతి కార్యాలయంలో రాంప్స్, లిఫ్ట్ ప్రతిపాదనలు పంపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, జిల్లా రెవెన్యూ అధికారి సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ గారు, వికలాంగుల సంక్షేమ శాఖ అధికారిణి శ్రీమతి జి. అర్చన, విజువల్లి ఛాలెంజ్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# కాలవ రమణ మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటు

- మచ్చా రామలింగారెడ్డి రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్
- సీనియర్ జర్నలిస్ట్ కాలవ రమణ మృతికి అనంత సురేంద్రబాబు కాలువ శ్రీనివాసులు



**అంకుశం ప్రతినిధి అనంతపురం, డిసెంబర్ 1 :** సీనియర్ జర్నలిస్టు కాలువ రమణ మృతి జర్నలిస్టులోకానికి తీరనిలోటు అని గ్రామీణ ప్రాంతం నుంచి హిందూపూర్ లాంటి వెనుకబడి ప్రాంతం నుంచి వచ్చి అనంతపురంలో మంచి జర్నలిస్టుగా పేరు తెచ్చుకున్న కాలువ రమణ మృతి చెందడం పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి సంతాపం తెలియజేశారు కాలువ రమణా కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని రాబోవు రోజుల్లో వారి పిల్లలకు వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ తోడుగా ఉంటుందని వారికి ఎటువంటి సహకారం కావాలన్నా అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని మచ్చ రామలింగారెడ్డి అన్నారు జర్నలిస్టు ఉద్యమంలో తనతో పాటు అనేక సంవత్సరాలు కలిసి పని చేశారని నేను చేసే ప్రతి కార్యక్రమంలోనూ కాల్వ రమణ పాల్గొన్నారు అని మచ్చా రామలింగారెడ్డి అన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ కాలవ రమణ మృతికి ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు కళ్యాణదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు సురేంద్రబాబు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. దశాబ్దాల పాటు జర్నలిజంలో కొనసాగిన కాలవ రమణ ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనేక సమస్యలను వెలుగులోకి తెచ్చారని గుర్తు చేసుకున్నారు. మరీ ప్రధానంగా వ్యవసాయం, కరువు, సాగునీటి పరిస్థితులపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాలను అప్రమత్తం చేస్తూ అనేక కథనాలు రాశారని పేర్కొన్నారు. నిబద్ధత, నిజాయితీతో జర్నలిజంలో రాణించిన కాలవ రమణ అకాల మరణం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని కాల్వ శ్రీనివాసులు అనంత వెంకట్రామిరెడ్డి సురేంద్రబాబు పేర్కొన్నారు. కళ్యాణ్ దుర్గం శాసనసభ్యులు సురేంద్రబాబు కాలువ రమణ కుటుంబానికి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు

## ధర్మవరం లో గీతా జయంతి వేడుకలు

**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 1:** సోమవారం పవిత్ర గీతా జయంతి సందర్భముగా ప్రణవ్ సాయి స్కూల్ నందు గీతా జయంతిని సెలబ్రేట్ చేసి గీత యొక్క విశిష్టతను పిల్లలందరికీ తెలియజేసి భగవద్గీత శ్లోకాలను పఠించారు. శ్రీ కృష్ణ భగవానుడు భోదించిన గీతో పోదేశం అందరికీ ఆదర్శం అన్నారు.




## దర్శినమల గ్రామం లో ఏయిడ్స్ నివారణ ఆరోగ్య ర్యాలీ !




**అంకుశం న్యూస్ ధర్మవరం డిసెంబర్ 1:** ధర్మవరం మండలం దర్శనమల ఆరోగ్య కేంద్రం నందు ఈరోజు 1-1-2025 న ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ పుష్పలత మాట్లాడుతూ ఈరోజు ప్రపంచ ఎయిడ్స్ దినం కావున ఎయిడ్స్ వ్యాధి గురించి ఎవరు భయపడవలసిన పనిలేదు దానికి గవర్నమెంట్ నుంచి ఉచితంగా మందులు అందజేస్తారు అని తెలియజేశారు. అలాగే ప్రతి గర్భవతి కచ్చితంగా ఎయిడ్స్ పరీక్ష చేయించుకోవాలని తద్వారా తనకు పుట్టబోయే బిడ్డకి ఎయిడ్స్ రాకుండా అరికట్టవచ్చని తెలియజేశారు. అలాగే ఎయిడ్స్ రాకోకుండా వాడే కండోమ్స్ గురించి ప్రజలకి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో దర్శనమల ఆసుపత్రి వైద్య సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు

## గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్యంపై ప్రభుత్వ లక్ష్యం

- విప్ యార్లగడ్డ వెంకటరావు వివరించారు
- ఐడియల్ హార్ట్ అండ్ హెల్త్ కేర్ ప్రారంభం



**అంకుశం న్యూస్ విజయవాడ డిసెంబర్ 1:** సోమవారం విజయవాడ రూరల్ మండలం నున్నలో ఐడియల్ హార్ట్ అండ్ హెల్త్ కేర్ ఆసుపత్రి ప్రారంభోత్సవంలో ప్రభుత్వ విప్ మరియు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు గ్రామీణ ఆరోగ్య సేవలను మెరుగుపరచాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. చెన్నై, ముంబై మరియు బెంగళూరులోని ప్రధాన కార్పొరేట్ ఆసుపత్రుల నుండి ఆకర్షణీయమైన ఆఫర్లు వచ్చినప్పటికీ, గ్రామీణ ప్రాంతంలో హార్ట్ స్పెషాలిటీ ఆసుపత్రిని ప్రారంభించినందుకు కార్డియాలజిస్ట్ డాక్టర్ దినేష్ రెడ్డి పోలారెడ్డిని ఆయన ప్రశంసించారు. మీడియాతో మాట్లాడుతూ, చాలా మంది యువ వైద్యులు తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లడానికి కార్పొరేట్ ఆసుపత్రులలో చేరడానికి ఇష్టపడతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అయితే, డాక్టర్ దినేష్ రెడ్డి తన తండ్రి పోలారెడ్డి సాంబిరెడ్డి ప్రేరణతో తన స్వస్థలానికి సేవ చేయాలని ఎంచుకున్నారు. 20,000 కంటే తక్కువ జనాభా ఉన్న నున్నాకు చాలా కాలంగా ప్రత్యేక గుండె సంరక్షణ లేదని ఆయన ఎత్తి చూపారు.

గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, నున్న PACS అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి మరియు అనేక మంది స్థానిక నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ మానం గురవయ్య కు సంతాపం ప్రకటించిన, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, దారపనేని



**కనిగిరి డిసెంబర్ 1 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ మానం గురవయ్య (70) సోమవారం మృతి పట్ల కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, కనిగిరి మాజీ ఏఎంసి చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి గత 50 సంవత్సరాలుగా అత్యంత సన్నిహితులైన మానం గురవయ్య లేని లోటు తీర్చలేనిది అన్నారు.నా తండ్రి, నా తల్లి, నేను సర్పంచులుగా గెలుపునకు విశేష కృషి చేసిన మానం గురవయ్య రుణం తీర్చుకోలేని ది అని దారపనేని చంద్రశేఖర్ మానసిక ఆవేదన వ్యక్తం చేశారు. పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీ బోట్ల నాగార్జున, మాజీ ఎంపీటీసీలు చెనికల పెదమాల కొండయ్య, వెంగమ్మ, డబ్బు కొట్టు ఆది లక్ష్మమ్మ, మాజీ సర్పంచులు దారపనేని భూమమ్మా, జనార్ధన్ రావు, నక్కల గండి నీడి సంఘం మాజీ చైర్మన్ అద్దంకి మాల్యాద్రి, మాజీ ఉపసర్పంచ్ అద్దంకి బాల నాగయ్య, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు వెంకటేశ్వరరావు, తాళ్లూరి రామయ్య, మానం మల్లికార్జునరావు, అండ్ బ్రదర్స్ , బొడ్డు సుధాకర్ అండ్ బ్రదర్స్, మక్కా నాగరాజు, మానం వెంగళరావు, మానం కొండలరావు, చెనికల వెంగళరావు తదితరులు సంతాపం తెలిపిన వారిలో ఉన్నారు.

## అనపర్తి నియోజకవర్గ విద్యాశాఖ అధికారులతో సమావేశమైన ఎమ్మెల్యే నల్లమిల్లి

- రాష్ట్రవ్యాప్తంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 5వ తారీఖున మెగా పేరెంట్స్ మీటింగ్



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ డిసెంబర్ 01:**అనపర్తి మండలం రామవరంలో అనపర్తి నియోజవర్గానికి సంబంధించిన అనపర్తి, బిక్కవోలు,రంగంపేట పెదపూడి మండలాల విద్యాశాఖ అధికారులతో సమావేశమైన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ..విద్యాశాఖ ఆధ్వర్యంలో 5వ తారీఖున నిర్వహించబడుతున్న మెగా పిటిఎమ్ అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకం ప్రకారము MEGA PTM ను ప్రతి పాఠశాల లోనూ తప్పనిసరిగా నిర్వహించి విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమానికి విద్యార్థులు తల్లిదండ్రులను, SMC కమిటీ సభ్యులను, ప్రజా ప్రతి నిధులను, అధికారులను, పూర్వపు విద్యార్థులను పాఠశాల దాతలను ఆహ్వానించి, విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులకు వివరించి, పాఠశాల ప్రగతిని సమావేశానికి విచ్చేసిన వారందరికీ వివరించాలని,కూటమి ప్రభుత్వం నిర్దేశించిన నిబంధన ప్రకారం అన్ని అంశాలను విజయవంతముగా నిర్వహించాలని తెలియజేశారు.

## పంటల బీమాకు రైతులు ప్రీమియం కట్టుకోండి -ఏఓ కృష్ణచైతన్య



**రాప్తాడు, అంకుశం న్యూస్ డిసెంబర్ 1:** రబీ సీజనులో సాగు చేసిన పంటలకు రైతులు ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణచైతన్య అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సోమవారం రాప్తాడు, గంగులకుంట, ప్రసన్నాయపల్లి రైతు సేవ కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాలలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కృష్ణతో కలిసి పంటల బీమా వారోత్సవాలులో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపిక చేసిన పంటలవారీగా వరికి రూ. 630, జొన్నకు రూ. 315, మొక్క జొన్నకు రూ. 525, శనగకు రూ. 450, వేరుశనగకు రూ.480, మామిడికి రూ.1650, టమోటోకు రూ.1600 చొప్పున ప్రీమియం చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ సుజిత, ఆర్.ఎస్.కె. సిబ్బంది గిరి, భారతి, సోనీ, రైతులు పాల్గొన్నారు.